ప్రజాశక్తి

శుక్రవారం 21 జూన్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

అధ్యక్షా..అనే నేను..!

-10 మంది ఎంఎల్ఎల ప్రమాణస్వీకారం

-జిల్లా చరిత్రలో తొలిసారి రికార్డు

-ప్రజా సమస్యలపై ఎంఎల్ఎలు స్పందిస్తారా ..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎపి అసెంబ్లీలో అధ్యక్షా...అనే నేను అంటూ నేడు మారుమోగనుంది. జిల్లాలోని ఎనిమిది మంది ఎంఎల్ఎలు అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయను న్నారు. జిల్లా నుంచి పెద్ద ఎత్తున ఎంఎల్ఎల అనుచరులు విజయవాడ బయలుదేరి వెళ్లారు. జిల్లా చరిత్రలో పోటీ చేసిన అన్ని స్థానాల్లో భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ప్రతిపక్షమే లేకుండా అంతా అధికారపక్ష హవానే సాగనుంది. జిల్లాలో ప్రజలు మార్పు కోరుతున్నారు. అనేక సమస్యలు పరిష్కారారం కాకుండా ఉన్నాయి. వీటిపై నూతనంగా ఎన్నికైన ఎంఎల్ఎలు మాట్లాడుతారా ? అంతా మనమే కదా అంటూ మౌనంగా కూర్చొం టారనే అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి.

▶ 2లో

అధ్యక్షా..అనే నేను..!

(మొదటి పేజీ తువాయి)

ఎపి అసెంబ్లీలో నేడు జిల్లా నుంచి ఎన్నికైన ఎంఎల్ఎలు ప్రమాణస్వీకారం చేయనున్నారు. జిల్లా పరిధిలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాల నుంచి టిడిపి అభ్యర్థులు విజయం సాధించారు. ఇందులో నలుగురు కొత్త వ్యక్తులు. నెల్లూరు నగరం నుంచి అసెంబ్లీకి నూతనంగా పి.నారాయణ ఎన్నికయ్యారు. కావలి నుంచి కావ్య కృష్ణారెడ్డి, ఉదయగిరి నుంచి కాకర్ల సురేష్. కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వరరావు, కోవూరు నుంచి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు నూతనంగా అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. గతంలో పి, నారాయణ ఎంఎల్‌సిగా ఎన్నికై మంత్రిగా పనిచేశారు. వీరంతా ప్రజా సమస్యలు కాకుండా తమ వ్యాపారాల నుంచి రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజలు అవకాశం ఇవ్వడంతో శాసనసభలో అడుగుపెడుతున్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాజకీయాల్లోనే 40 సంవత్సరాల అనుభవం ఉంది. గత ప్రభుత్వంలో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఘన విజయం కట్టబెట్టారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలు గెలిపించారు. ఒక్క ఎంఎల్ఎ ప్రజా సమస్యలపై మాట్లాడింది లేదు. అంతా బాగు బాగు అంటూ ఐదేళ్ల కాలం గడిపేశారు. అసెంబ్లీ నుంచి జీత, భత్యాలు, ఇసుక, గ్రావెల్, రియల్ ఏస్టేట్, ఇందిరమ్మ ఇళ్లు అంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజల్లో వ్యతిరేకత తెచ్చుకున్నారు. గత ఐదేళ్ల ప్రతిపక్షమే లేకుండా అంతా జరిగిపోయింది. ప్రజలు కష్టాలు, కన్నీళ్లు పట్టించుకున్నపాపాన పోలేదు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వానికి భారీ మెజార్టీ ఇచ్చారు. సోమశిల, కండలేరు, జలాశయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం, సోమశిల హైలెవల్ కెనాల్, ఉదయగిరి వద్ద కామధేను ప్రాజెక్టు, నెల్లూరుకు విమానాశ్రయం, కృష్ణపట్నంలో పరిశ్రమల అభివృద్ధి, కార్మికులు హక్కులు , కిసాన్‌సెజ్ అభివృద్ధి, సంగం, నెల్లూరు ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో అబివృద్ధి చేయడం, కోవూరు సుగర్ ఫ్యాక్టరీ పరిస్థితి ఏమిటి, ఆత్మకూరులో పరిశ్రమలు స్థాపన, నెల్లూరు నగరంలో రింగ్‌రోడ్డు, కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ సమస్య, ఇలా అనేక సమస్యలు ఎంఎల్ఎలకు స్వాగతం పలుకుతున్నాయి. వీటి పరిష్కారం కోసం అసెంబ్లీలో చర్చించడంతోపాటు, డిఆర్‌సి, సమావేశంలోనూ నూతనంగా ఎన్నికైన ఎంఎల్‌లు పనిచేస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

'ఇంటూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ను నియోజకవర్గం లోని ఐదు మండలాల సిఆర్‌ఎంలు గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో కలిసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, వలేటివారి పాలెం, లింగసముద్రం మండలాల సీఆర్ ఎంటీచర్లు ఎం. వి రమణారెడ్డి, సుభానీ, ప్రసాదు, శివరావయ్య, ఆశీర్వాదం, శ్రీనివాసులు, కిరణ్, పురుషోత్తం, ప్రతిభ, అమూల్య, అరుణ, రవికుమార్, రాము, వెంగళరావు, కష్ణ పాల్గొన్నారు.

పొగాకు రైతులకు అండగా ఉంటాం..

ప్రజాశక్తి-కందుకూరు

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తోటి శాసనసభ్యులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దష్టికి తీసుకెళ్తానని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని పామూరు రోడ్డులోని 27వ నెంబర్ పొగాకు వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను గురువారం ఆయన పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. అనంతరం వేలంకేంద్రం సూపరింటెండెంట్ కార్యాలయంలో అధికారులు, కంపెనీ ప్రతినిధులు, రైతు ప్రతినిధులతో ఎంఎల్ఎ చర్చిం చారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ కౌలు, కూలీల రేట్లు, ఇతర ఖర్చులు పెరిగిపోయాయని, అందుకు తగ్గట్లుగా కంపెనీ ప్రతినిధులు కూడా సాను కూలంగా వ్యవహరించి గిట్టుబాటు ధర లభించేలా రైతులకు సహకరించాలని కోరారు. అనుమతికి మించి పండించిన కొనుగోళ్ల విషయంలో కర్ణాటకలో అపరాధ రుసుము ఉండదని, మన రాష్ట్రంలో కూడా అలాగే రైతులకు మేలు జరిగేలా బోర్డు ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్తామని నాగేశ్వరావు తెలిపాఉ. వేలంకేంద్రం సూపరింటెండెంట్ కే.రాజగోపాల్ ఆధ్వర్యంలో రైతులు, రైతు ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును సత్కరించారు.

ఎంఎల్ఎ 'ఇంటూరి' దంపతులకు సన్మానం

ఇంటూరి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు ఎంఎల్ఎగా ఇంటూరి నాగేశ్వరరావు ఘనవిజయం సాధించిన సందర్భంగా గురువారం కనిగిరి రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులను టిడిపి నేతలు ఉన్నం వీరాస్వామి, నలబోతుల మురళి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నాగేశ్వరరావుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అదే ఆవరణలోని వినాయకుడు, శివాలయం, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత నేతలు, కార్యకర్తలు కలిసి స్వామివారికి 1,111 కొబ్బరికాయలు కొట్టారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు.కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో

'టిఆర్‌ఆర్' విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కందుకూరు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ డో సెమిస్టర్ బిఎ, బీకాం కంప్యూటర్ పరీక్షా ఫలితాల్లో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని ఆ కళాశాల నిర్వాహకులు వెల్లడించారు. .కామర్స్ విభాగంలో మూడు పేపర్లలో 100శాతం ఫలితాలు మూడు పేపర్లలో 97శాతం ఫలితాలు సాధించారన్నారు. మేనేజ్మెంట్ అకౌంటెన్సీ పేపర్లో జే .సుస్మిత , ఎన్ .బాల నరసమ్మ 92/100 సాధించారని తెలిపాఉ. . సర్వీస్ మార్కెటింగ్ పేపర్లో కె త్రివేణి 95/100 తెచ్చు కున్నారు. బి.కామ్ కంప్యూటర్ అప్లికేషన్స్‌లో ఈ- కామర్స్, ఆర్టిజిఎస్ పేపర్లలో 97శాతం మంది ఉత్తీర్ణుల య్యారు. కంప్యూటర్ అప్లికేషన్ పేపర్లో కే. త్రివేణి 91/100 మార్కులు సాధించడం జరిగింది. స్పెషల్ ఇంగ్లీషు లో ఆరో పేపర్లో 100% ఏడో పేపర్లో 95 శాతం ఉతీర్ణులయ్యారు. జి .మౌనిక 90/100 మార్కులు సాధించారని తెలిపారు. చరిత్రలో ఆరో పేపర్ 100 శాతం ఏడో పేపర్ 90 శాతంఉత్తీర్ల య్యారన్నారు. . ఎస్ .కరీముల్లా, డి. ధనుంజయ్ 92/100 మార్కులు సాధిం చారన్నారు. పొలిటికల్ సైన్స్ లో 6 ,7 పేపర్లలో 90 శాతం ఉత్తీర్ణత సాధించాన్నారు. ఆలూరి ప్రవల్లిక , జి. మౌనిక 90/100 మార్కులు సాధించారన్నారు.. స్పెషల్ తెలుగులో ఆరో పేపర్, ఏడో పేపర్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అర్థశాస్త్రంలో రెండు పేపర్లలోనూ 100శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బి. నరేంద్ర 90/100 మార్కులు సాధించాన్నాఉ. టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేద, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తూ వారికి బంగారు భవిష్యత్తును అందిస్తుందన్నారు. రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ న్యాక్ ఎ+ గ్రేడు సాధించి, త్వరలో స్వయం ప్రతిపత్తి (అటాన మస్) హోదా వైపు అడుగిడబోతున్నదని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బందం అభినందించాఉ. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు.

నేడు 'మాలకొండ' హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలో మాలకొండలోని మాల్యాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని ఈనెల 21న శుక్రవారం కొండపైన కళ్యాణ మండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వ హణాధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 8.30 గంటలకు లెక్కింపు ప్రారంభమ వుతుం దన్నారు.

ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

గుడ్లూరు : గుడ్లూరు ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్ట టి రమేష్ గురువారం తనిఖీలు నిర్వహించారు.వైద్య ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక సచివాలయ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో డి సి జి ఇంజక్షన్లు నెల రోజులుగా వేస్తున్నట్లు తెలిపారు. గుడ్లూరు లోని స్థానిక సచి వాలయ కేంద్రాలని తనిఖీ చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయి ప్రియాంక హెచ్ఇఒ ఆరిఫ్ ఎఎన్ఎంలు శ్రావణి పాల్గొన్నారు.

విరాళం అందజేత

కందుకూరు :పట్టణంలోని కనిగిరి రోడ్డులో ఉన్న శ్రీఅయ్యప్ప స్వామి" గుడివెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి పలుకూరు వాస్తవ్యులు కొండూరి వెంకట సుబ్బారెడ్డి భార్య తిరుమల వారి కుమారుడు కొండూరు.సురేష్ బాబు భార్య శిరీష, పూజా రెడ్డి, చంద్రమౌళిలు అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కోసం రూ105,116 విరాళము అందజేశారు. శ్రీ అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు కెఎస్ వెంకటేశ్వర్లు(గురుస్వామి) ఇస్కాల వెంకట నరసింహ నల్లబోతుల.మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటాచెంచురామయ్య, డి శ్రీనివాసులు, వీరాస్వామి పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు సాయం

కందుకూరు :పట్టణంలోని పోతురాజు మిట్ట కీ చెందిన చిన్నారి షేక్ ఆర్మన్ లివర్ ఇన్ఫెక్షన్ కు గురై విజయవాడ రెయిన్బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మానవతతో ఆలోచించి మధిర బ్రహ్మారూప్, నూరు మొహమ్మద్, సయ్యద్ షాకీర్,శానంపూడి మహేష్, ఇమ్రాన్ వారి స్నేహితులు సహకారంతో చిన్నారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 60,000 సాయం అందజేశారు.

పాఠశాలలో తనిఖీ

కందుకూరు : కందుకూరులోని ఒంగోలు ఆక్స్ ఫర్డ్ ప్రైవేటు పాఠశాలను కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి ఎం వి వి ప్రసాదరావు, మండల విద్యాశాఖాధికారి కె సుబ్బారెడ్డి గురువారం సందర్శించారు. వారి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ విధానాలను యాజమాన్యం తప్పకుండా ఆచరించాలని డివైఇఒ కోరారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :పేదరికంతో ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదని మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొండముడుసు పాలెం లో 22 మంది విద్యార్థులకు అవసరమైన రాత పుస్తకాలు ,స్టేషనరీ దాత మహేష్ చేతుల మీదుగా అందజేశారు. ప్రధానోపాధ్యాయులు దొరసిల మాల్యాద్రి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా నేను బడికి పోతా కార్యక్రమం ద్వారా బడి మధ్యలో మానేసిన పిల్లలను చేర్చుకోవడం జరుగుతుందన్నారు. పీఎం పోషణ గోరుముద్ద కార్యక్రమం ద్వారా విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం ఇస్తున్నారన్నారు. సర్పంచ్ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని ఉపాధ్యాయులను అభినందించారు .ఉప సర్పంచ్ పొడపాటి మహేష్ మాట్లాడుతూ ఈ పాఠశాల అభివద్ధి కోసం తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు.. పాఠశాల మౌలిక వసతుల రూపకల్పనలో సహాయపడతానని తెలిపాఉ. గ్రామస్తులు కొండలరావు ఉన్నారు.

నేను.. ఎవరినీ క్షమించలేను..!

-నన్ను, నా కుటుంబాన్ని హింసించారు.

-రాత్రుల్లో నా కుటుంబం కన్నీళ్లు పెట్టుకునేది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : "నేను ఎవరినీ క్షమించిలేను నన్ను నా కుటుంబాన్ని మానసికంగా హింసించారు.. నా బాధ నాకే తెలుసు" అంటూ నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కళ్లుచమర్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో తన ఓటమికి ఆదాల ప్రబాకర్‌రెడ్డితో కలిసి అనేక కుట్రలు చేశారని, రాజకీయంగా ఎం చేసినా ఎంత చేసినా తాను బాధపడనని , తమ కుటుంబం ఏం చేసిందన్నారు. కొందరు నాయకులు తన భార్య, కుమార్తెలకు మెసెజ్‌లు పంపి తనను దెబ్బతీయడానికి ప్రయత్నాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను, భార్య, కుమార్తెలు ఏడ్చుకునేవాళ్లమన్నారు. ఈ బాధ తనకు మాత్రమే తెలుసునన్నారు. నన్ను రాజకీయంగా దెబ్బతీయడానికి ఆదాల ప్రభాకర్‌రెడ్డి రూ 2 కోట్లు సోషల్ మీడియాకు ఇచ్చారన్నారు. ఇది తాను చెప్పలేదని, వైసిపి నేత వైవి రామిరెడ్డి బహిరంగంగా చెప్పారన్నారు. ఇప్పుడు కొందరు వ్యక్తులు తప్పుచేశామని క్షమించాలని కోరుతున్నారని, అలాంటి వారిని క్షమించే పరిస్థితి లేదన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి తనకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైసిపి నేత వైవి రామిరెడ్డి తాను తప్పుచేశానని, క్షమించమంటున్నారని కొన్ని విషయాల్లో క్షమించినా అన్ని విషయాల్లో తాను క్షమించలేనన్నారు. వైసిపి నేతల ఒత్తిడికి రాజీనా మాలు చేసిన వాలంటీర్లను తిరిగి మళ్లీ విధుల్లోకి తీసు కోవాలని కోరుతున్నానన్నారు. వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈవిఎంల వల్ల ఓడిపోయామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన ఐదు ప్రశ్నలు స్పందించారు. ఇదే జరిగితే బిజెపి దేశంలో 400 సీట్లు సాధించేది కదా, కుప్పంలో చంద్రబాబు లక్ష మెజార్టీ తెచ్చుకునేవారు కదా అని అన్నారు. వైసిపి ఇప్పటికైనా తప్పులను తెలుసుకోవాలన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు ఖాజా మొయిద్దీన్ మృతి

ప్రజాశక్తి-ఉలవపాడు : సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శిగా పనిచేస్తున్న సయ్యద్ గౌస్ బాషా తండ్రి ఖాజా మొహిద్దీన్ (రిటైర్డ్ టీచర్) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఖాజా మొహిద్దీన్ మతి కి సిఐటియు, సిపిఎం ఉలవపాడు మండల కమిటీ విచారం వ్యక్తం చేశాయి. గురువారం ఉలవపాడు లో జరిగిన ఖాజా మొహిద్దీన్ అంత్యక్రియలలో సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొ ఖాజా మొహిద్దీన్‌కు నివాళి అరర్పించారు. ఖాజా మొహిద్దీన్ అభ్యుదయ, వామపక్ష ఉద్యమాలకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. ఖాజా మొహిద్దీన్ పెద్ద కుమారుడు సయ్యద్ గౌస్ బాషా సిపిఎం కార్యకర్తగా ఉంటూ మండల కార్మిక నాయకుడిగా ఎదిగాడన్నారు. . సంతాపం తెలిపిన వారిలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా నాయకులు శ్రీనివాసులు, గుడ్లూరు, వలేటివారిపాలెం మండల కార్యదర్శులు కొట్టే వెంకయ్య, సాదు చెన్నకేశవులు, ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్.డి జహీర్, కొమరగిరి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఖాజా మొహిద్దీన్ భౌతికఖాయానికి నివాళి అర్పిస్తున్న సిఐటియు నాయకులు జివిబి కుమార్

దోమల నివారణపై జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-కోవూరు: ఎస్సి, ఎస్టి కాలనీలో దోమల నివారణపై తగు జాగ్రత్తలు పాటించాలని కాలనీవాసులకు కొడవలూరు అంగన్వాడీ సూపర్వైజర్ ఎస్ నిర్మల అవగాహన కల్పించారు మండలంలోని మేనంగుంట మూలకట్ట సంఘంలో నివసిస్తున్న గిరిజనులకు దోమల నివారణ పై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాల్లో అపరిశుభ్రతను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు పరిసర ప్రాంతాల్లో మందు పిచికారి చేయించాల్సి ఉంటుందన్నారు రానున్న వర్షాకాలం కావడంతో మురుగునీటి నిల్వలు పేరుకు పోయి దోమల బెడద ఉంటుందన్నారు. దోమల బారిన పడకుండా మస్కట్ కాయిల్స్ వాడాలని సూచించారు. కార్యక్రమంలో కార్యకర్త శాంతి, .చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

ప్రజాశక్తి-విడవలూరు: సంపూర్ణ ఆరోగ్యం యోగా సాధనతోనే సాధ్యమని కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దివస్ సందర్భంగా విపిఆర్ నివాసంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జీవన యోగశాల యోగా లోగో ఆవిష్కరించారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ యోగ సాధన అలవర్చుకోవడం ద్వారా శారీరిక

అభినందిస్తున్న ఎంఎల్ఎ

ధడత్వంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా యోగ సాధనలో అసాధారణ ప్రతిభా పాటవాలతో అతి చిన్న వయసులో ప్రతిష్టాత్మక గిన్నిస్ రికార్డు సాధించిన కోవూరు పట్టణానికి చెందిన "సాధన్" అనే బాలుడిని అభినందించారు. భవిష్యత్తులో సాధన్కు అండగా ఉంటామని హామీఇచ్చారు. అనంతరం జీవన యోగ శాల ట్రస్ట్ చైర్మన్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.

బర్మాషల్ గుంటలో ఘోర అగ్నిప్రమాదం

..రెండు పూరిగుడిసెలు అగ్నికి ఆహుతి
..పాక్షికంగా దెబ్బతిన్న 14 ఇళ్లు
-బాలిక సజీవదహనం

బాలిక బూడిదైన దృశ్యం

బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు
నెల్లూరు నగరంలోని 5వ డివిజన్ ప్రాంతం, బర్మాషల్ గుంట ప్రాంతంలోని నిరుపేదల ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. గురువారం చోటు చేసుకున్న ఈ ఘటనలో రెండు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. మరో 14 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈ మంటల్లో చిక్కుకున్న నాగలక్ష్మి బాలిక వికలాంగురాలు కాలి బూడిదయ్యింది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రాంతంలో నివాసం ఉన్న వారు నిరుపేదలు కావడంతో ఉదయం కూలి పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకుంటారు. మరి కొంతమంది బీడిలు, చుట్టలు చుట్టుకుంటూ జీవనం సాగిస్తుంటారు. మద్యాహ్నం కావడంతో ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడం వల్ల బాలిక అగ్నికి ఆహుతయ్యింది. ఈ ప్రాంతం అంతా నల్లటి పొగ కమ్మివేయడంతో ఏమి జరుగుతుందోనన్న భయంతో చుట్టు పక్కల వారు, స్థానికంగా ఉన్న వారు ప్రాణభయంతో పరుగులు తీశారు. చివరకు తేరుకొని అగ్ని మా పక కేంద్రానికి సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు. ప్రాణభయంతో పరుగులు తీసిన వారు తమ బిడ్డలు, తోటి వారు ఎక్కడ ఉన్నారో అని వెతుకులాడే ప్రయత్నంలో జరగాల్సిన ఘరో జరిగిపోయింది. బర్మాషల్ గుంట ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుందని, ఈ ప్రమాదంలో ఇళ్ల దగ్ధమైనట్లు సమాచారం తెలుసుకున్న కలెక్టర్ హరినారాయణన్ సంఘట స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరపున సాయంచేస్తామన్నారు. సిపిఎం, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రమాద స్థలికి చేరుకొని పరిశీలించారు. విజయవాడలోని మంత్రి నారాయణ స్పందించి కాలి పోయిన ఇళ్లకు తక్షణ సహాయం కింద మృతి చెందిన బాలిక కుటుంబానికి రూ.50 వేలు, దెబ్బతిన్న ఇళ్లకు రూ.15 వేలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేస్తుందని ప్రకటించారు.

బాధితులకు పక్కా ఇళ్లు కట్టించాలి..

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ నగర పరిధిలోని 5వ డివిజన్కు చెందిన బర్మాషాల్ గుంట ప్రాంతంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం శోచనీయమని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. ప్రమాదంలోఇళ్లు కోల్పోయినవారికి ప్రభుత్వమే పక్కా ఇళ్లు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మరణించిన కుటుంబానికి, దెబ్బతిన్న ఇళ్లకు ఇతోదికంగా సాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం : ఆనం

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని రంగనాయకులపేట బర్మాషెల్ గుంటలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 14 కుటుంబాలు నిరాశ్రయులు కావడం, ప్రమాదంలో ఓ దివ్యాంగురాలు మతి చెందడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదంలో మతి చెందిన దివ్యాంగురాలు కుటుంబాన్ని ఆదుకుంటామని, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. బాధితులకు చేయాల్సిన సాయం వెంటనే అందజేయాలని.. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో చర్చించి..అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న జనసేన నాయకులు గునుకుల కిషోర్ మీడియాతో మాట్లాడతుఉ ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ ఘటన మరణించిన వికలాంగ మహిళ కుంటుంబ సభ్యుల కు ప్రగాఢ సాను భూతి తెలియజేస్తున్నా మన్నారు. బాదిత కుటుం బాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. సాయం అందజేసేందుకు కృషి చేశారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

నీట్ అవకతవకల పై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు: నీట్ పరీక్షను రద్దు చేయాలని, జరిగినటువంటి అవకతవకలు దృష్టిలో పెట్టుకోని తిరిగి మరలా నీట్ పరీక్ష నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విఆర్సి సెంటర్లో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెన్ను నరేంద్ర మాట్లాడుతూ నీట్ (నేషనల్ ఎడ్యుకేషన్ కం ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షల్లో జరిగిన లోటుపాట్లను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం గానీ గౌరవ సుప్రీంకోర్టు వారు దీనిపై ఎటువంటి స్పందన అలాగే విచారణ జరిపించేందుకు సిద్ధంగా లేకపోవడం చాలా అన్యాయం అన్నారు. ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పరీక్ష నిర్వహించే ఏజెన్సీ అయితే నీటి ఒకటే కాదు నెట్ వంటి పరీక్ష కూడా ఈ ఏజెన్సీ నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాలు నీట్ పరీక్షలో జరిగినటువంటి దోషాలను వెలుగులోకి వచ్చాయని, నెట్ పరీక్ష కూడా ఈ ఏజెన్సీ నిర్వహించటం అలాగే నెట్టు పరీక్షలో కూడా అవకతవకలు జరగటం, పేపర్ లీకేజీ సంబంధించి నెట్ పరీక్షలను రద్దు చేశారన్నారు. దేశంలోనే ప్రాధాన్యత ఉన్నటువంటి వైద్య విద్యను ఈరోజు ప్రవేశిక పరీక్షలో అవకతోకలు జరగటం వల్ల వైద్య విద్యా చదువుకునే విద్యార్థులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఎన్ టి ఏ నిర్వహించినటువంటి నెట్ పరీక్షను పేపర్ లీకేజ్ అవటంవల్ల పరీక్షను రద్దు చేశారు అయితే అదే సంస్థ నిర్వహించినటువంటి నీటి పరీక్షను రద్దు చేసేందుకు ఏ విధమైనటువంటి ప్రయత్నాలు చేయకపోవడం దారుణమన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎన్.టి.ఏ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ యొక్క గుర్తింపును రద్దు చేయాలని లేనిపక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ మరిన్ని ఉద్యమాలకు బాటలు వేస్తామని మీడియా ముఖంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు విష్ణు ,శివ శంకర్, కార్తీక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని విఆర్సిసెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈనెల నాలుగో తేదీన విడుదలైన నీట్ ఫలితాల పైన సమగ్ర విచారణ జరిపించాలని ఎఐఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ దేశంలో వైద్య విద్యకు ప్రతిష్టాత్మకమైన నీట్ పరీక్షల ఫలితాల పై అనేక రకాల అనుమానాలు వ్యక్తమయ్యే విధంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఎన్టిఎ ఫలితాలు విడుదల చేసిందన్నారు. నీట్ పరీక్షలకు 24 లక్షల మంది దేశవ్యాప్తంగా అప్లై చేసుకుంటే అందులో 23.33 లక్షల మంది హాజరయ్యారన్నారు. వాటిలో దేశవ్యాప్తంగా ఆల్ ఇండియా ర్యాంక్ 67 మంది విద్యార్థులకు వస్తే అందులో ఇక రెండోది, టాప్ స్కోర్ సాధించిన ఆరుగురు విద్యార్థులు హర్యానా లోని జఝూర్లోని ఒకే పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాశారు. ఆ తర్వాతి 2 ర్యాంకులు కూడా అదే పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసిన విద్యార్థులకే వచ్చాయి. ఇది ఎలా సాధ్యమన్నారు. దీనిపైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని వివరణ కోరగా విద్యార్థులకు ఆలస్యంగా పరీక్ష మొదలైన కారణంగా 1563 విద్యార్థులకు మార్కులు కలిపామని విడ్డూరంగా సమాధానం చెబుతున్నారన్నారు, అంతేకాకుండా జూన్ 14 విడుదల చేస్తామన్న ఫలితాలు నాలుగో తేదీన విడుదల చేశారన్నారు. అదనపు మార్కుల కేటాయింపు కూడా పారదర్శకంగా జరగలేదన్నారు. గతంలో ఫలితాలు రాకముందు ఆన్సర్ కీ విడుదల చేసే సమయంలోనే ఏ ప్రశ్నకు, ఏ కారణంతో అదనపు మార్కులు ఇవ్వనుందో ఎన్టిఎ కానీ, లేదా ఇతర ఏ పరీక్ష నిర్వహించే సంస్థ అయినా స్పష్టత ఇచ్చేది. "కానీ, ప్రశ్నించిన తర్వాతే, వారు వివరణ ఇచ్చారు. ఫలితాల పైన సమగ్ర విచారణ జరిపించి వైద్య విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. కార్యక్రమంలో శివమ్ వర్మ, నగర ఉపాధ్యక్షులు అక్షయ్, నాయకులు సాయి, ప్రతాప్, అల్తాఫ్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

కంటేపల్లిలో భూ ఆక్రమణ తొలగింపు

..రూ.కోటి రూపాయలు విలువ చేసే భూమిని ఆక్రమించిన వైనం
..గ్రామస్తుల ఫిర్యాదుతో భూ ఆక్రమణను తొలగించిన రెవెన్యూ శాఖ

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి

ప్రజాశక్తి-వెంకటాచలం
మండలంలోని కంటేపల్లి గ్రామంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అనుచరుడు, వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి వెలుబోయిన వెంకటేశ్వర్లు, మరికొందరు వైసీపీ నేతలు కలిసి సర్వే నెంబర్ 287 లోని సుమారు 5 ఎకరాల అటవీ పోరంబోకు (ప్రభుత్వ) భూమిని ఆక్రమించారు. వైసీపీ నేతలు ఆక్రమించిన ప్రభుత్వ భూమి చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడంపై గ్రామంలో పెద్ద దుమారమే రేగింది. ఆక్రమణకు గురైన అటవీ పోరంబోకు (ప్రభుత్వ) భూమి గొలగమూడికి సమీపంలో టూరిజం (ఐటీటీఎం) కళాశాలకు ఆనుకుని ఉండడంతో దాని విలువ సుమారు రూ.కోటి రూపాయల వరకు ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. భూ అక్రమనకు గురైన అటవీ పోరంబోకు (ప్రభుత్వ) భూమిలో వైసీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి వెలుబోయిన వెంకటేశ్వర్లు అనధికారికంగా సిమెంట్ బ్రిక్స్ కర్మాగారాన్ని ఏర్పాటు చేశాడు. ఆక్రమణకు గురైన మిగిలిన ప్రభుత్వ భూమిని వైసీపీ నేతలు అనధికారికంగా ప్రయివేటు లేఅవుట్గా మర్చి ప్లాట్లు వేసి అమ్మేందుకు ప్రయత్నించగా విషయాన్ని గ్రామస్తులు తెలుసుకొని తహశీల్దార్ పూర్ణచంద్రరావుకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదుతో రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయిలో విచారించి ఆక్రమణకు గురైన భూమి చుట్టూ ఏర్పాటు చేసి ఉన్న పెన్సింగ్, సిమెంట్ బ్రిక్స్ కర్మాగారాన్ని కంటేపల్లి విఆర్ఒ ఆధ్వర్యంలో బుధవారం జెసిబి ద్వారా పోలీసుల సహాయంతో రెవెన్యూ శాఖ పూర్తిగా తొలగించింది. భూ అక్రమణలు తొలగించిన భూమి వద్ద ఇది ప్రభుత్వ భూమి అని, ఆక్రమించినవారు శిక్ష అర్హులని తహశీల్దార్ వారు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. భూ ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ శాఖను గ్రామస్తులు మెచ్చుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు అందినకాడికి అందినట్లుగా దోచుకోవడమే కాకుండా ప్రభుత్వ భూములను ఆక్రమించారని, కంటేపల్లి గ్రామంలో చెరువులను, ప్రభుత్వ భూములను సైతం గ్రావెల్ కోసం కొల్లగొట్టి రూ.కోట్ల రూపాయలు దోచుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలు దోచుకున్న కోట్ల రూపాయల ప్రభుత్వ సొత్తును తిరిగి కక్కించాలని గ్రామస్తులు బహిరంగంగా కోరుతున్నారు.

అగ్నిప్రమాద ఘటనపై మంత్రి ఆనం దిగ్భ్రాంతి

- బాధితుల్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరు నగరంలోని రంగనాయకులపేట బర్మాషెల్ గుంటలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 14 కుటుంబాలు నిరాశ్రయులు కావడం, ప్రమాదంలో ఓ దివ్యాంగురాలు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ప్రమాదంలో మృతి చెందిన దివ్యాంగురాలు కుటుంబాన్ని ఆదుకుంటామని, బాధిత కుటుంబాలకు తప్పకుండా అండగా నిలుస్తామన్నారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రభుత్వ పరంగా బాధితులకు ఇవ్వాల్సిన సహాయం వెంటనే అందజేయాలని, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో చర్చించి, అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్చేందుకు ప్రభుత్వ పాఠశాలలలో ఉండే సౌకర్యాలను ప్రత్యేకతలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ఎఎస్‌పేట టౌన్‌తో పాటు చిన్నబిపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. "మనందరి బడి ప్రభుత్వ బడి" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో పోల్చుకుంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, అంజాద్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాన్యుడి నడ్డి విరుస్తున్న కూరగాయలు

- భారీగా పెరిగిన ధరలు - ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. సామాన్యుడి నడ్డి విరుస్తున్న ధరలు. పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. పప్పు నుంచి ఉప్పు వరకు, కరివేపాకు నుంచి కాకరకాయ వరకు, చికెన్ నుంచి అల్లం వెల్లుల్లి వరకు, ఏది పట్టుకున్న ధరలు బగ్గుమంటున్నాయి. ప్రస్తుతం వరికుంటపాడులో కూరగాయల రేట్లు ఇలా ఉన్నాయి. బీన్స్ రూ.120, క్యాప్సికం రూ.100, టమోటాలు రూ.60, బీరకాయలు రూ.80, క్యారెట్ రూ.80, చామదుంప రూ.70, వంకాయ రూ.60, దోసకాయలు రూ.50, దొండకాయలు రూ.60, బీట్రూట్ రూ.80, బంగాళదుంప రూ.60, బెండకాయలు రూ.80, సొరకాయ ఒకటి రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతుంది. దాంతో సామాన్యులు కూరగాయలు కొనలేక అల్లాడిపోతున్నారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని నిత్యావసర వస్తువు అయిన కూరగాయల రేట్ల తగ్గింపునకు కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : కావలి పురపాలక ఉన్నత పాఠశాల పాతఊరులో ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్ వల్లి ఆధ్వర్యంలో గురువారం యోగా గురువు గోపాల్ శిక్షణలో ఎన్‌సిసి కేడెట్స్‌కు యోగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

అగ్ని ప్రమాద కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం పువ్వులదొరువు గ్రామంలో ఇటీవల పూరిగుడిసె అగ్నిప్రమాదానికి గురైన గల్లా రామచంద్రయ్య, సుజాత కుటుంబానికి బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బియ్యం దుస్తులు నిత్యావసర వస్తువులు వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడారు. ఇప్పాటి చెంచురెడ్డి, గోల్ల హరిబాబు, పొంగులూరి అశోక్, కాకి భాస్కర్, వెంకటరత్నం, ప్రసాద్ పాల్గొన్నారు.

23న సమావేశం

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీకి అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న ట్రేడ్ యూనియన్ "జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్" ఆవిర్భావం కోసం సర్వసభ్య సమావేశం 23న తిరుచానూరు లోని గాయత్రీ రెసిడెన్స్‌లో జరుగుతుందని కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు అలహరి సుధాకర్ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జనసేన నాయకులు హాజరౌతున్నారని తెలిపారు. కావున రాష్ట్ర జనశక్తి ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సభ్యులు, ఇంకనూ యూనియన్‌లో చేరదలుచుకున్న జనసేన సైనికులు, ఉద్యోగులు అత్యధికంగా పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని సుధాకర్ పిలుపునిచ్చారు.

ప్రత్యేక బస్సుల్లో మామూలు ఛార్జీలే..

ప్రజాశక్తి-ఉదయగిరి : 23వ తేదీ నుంచి జరిగే వెంగమాంబ తల్లి తిరునాళ్ల బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యార్థం కోసం ప్రత్యేక బస్సుల్లో మామూలు ఛార్జీలు ఏర్పాట్లు చేసినట్లు ఆర్‌టిసి డిఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ 23 నుండి 27వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు ఉదయగిరి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు.

పలుచోట్ల 'నేను బడికి పోతా'..

ప్రజాశక్తి-మర్రిపాడు
స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని ఎంఇఒ-2 ధనలక్ష్మి, తహశీల్దార్ సీతారత్నం, ఎంపిడిఒ మనోహర్‌రాజు, పొంగూరు గ్రామంలోనూ ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్లకార్డులు చేత పట్టుకొని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిఆర్‌పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలాభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ తాజ్‌మస్రూర్ అధ్యక్షతన ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో 'బడికి పోదాం'పై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ విస్తరణ అధికారి రమేష్, అంగన్వాడి సూపర్‌వైజర్ శారద, ఎపిఎం వెంకటరమణరావు, పంచాయతీ కార్యదర్శి మోహన్‌కిషోర్, తిరుపతి, సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులతో గ్రామంలో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ అనిల్ కుమార్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, సాహో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులున్నారు.

వసతి గృహంలో భయం..భయం..

- ఆందోళనలో విద్యార్థులు
- నిజాలు నిగ్గు తేల్చిన జనవిజ్ఞాన వేదిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యార్థులతో మాట్లాడుతున్న జెవివి నాయకులు

పట్టణంలో వెనుకబడిన తరగతుల కాలేజీ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న హాస్టల్‌లో ఇటీవల దయ్యం తిరుగుతుందని విద్యార్థులు హడలిపోతున్నారు. వివరాల్లోకి వెళితే.. ఆత్మకూరు పట్టణంలో కాలేజీ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వసతి గృహంలో ఏడాది కళాశాలలో తెరిచిన అనంతరం వసతి గృహాన్ని సైతం తెరిచారు. ప్రస్తుతం పది మందిలోపు విద్యార్థులు వసతి గృహంలో ఉన్నారు. వసతి గృహంలో వసతులు కరువైన పరిస్థితులలో విద్యార్థులు దెయ్యం ఉందని ప్రచారం చేశారు. ముగ్గురు విద్యార్థులకు రాత్రులలో దెయ్యం కనిపించిందని వారి స్వగ్రామాలకు పరుగులు తీశారు. రాత్రులందు దెయ్యం కేకలు వేస్తోందని సెల్‌ఫోన్‌లో సైతం ఆ కేకలను చిత్రీకరించారు. వసతి గృహంలో తాముండలేమని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. విషయం వసతి గృహ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఆత్మకూరు పట్టణానికి చెందిన జన విజ్ఞాన వేదిక బృందం దెయ్యం గురించి విచారించేందుకు వెళ్లి అక్కడ పరిస్థితుల్లో పరిశీలించారు. జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల బృందం ఆ హాస్టల్ పరిస్థితులను పరిశీలించి విద్యార్థులతో సంభాషించి అసలు విషయాన్ని బహిర్గతం చేశారు. వసతి గృహంలో వసతులు సక్రమంగా లేని విషయాన్ని గుర్తించారు. అధికారులు స్పందించి వెంటనే వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. సుమారు 70మంది విద్యార్థులకు 4 లెట్రిన్లు మాత్రమే ఉన్నాయి. కొన్ని రూములలో ఫ్యాన్లు లైట్లు కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యార్థుల అవస్థలను గమనించి వారి కోసం ప్రభుత్వ హాస్టల్ భవనాన్ని నిర్మించాలని విద్యార్థి సంఘాలు కూడా డిమాండ్ చేశారు. జన విజ్ఞాన వేదిక నాయకులు, జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, మండల అధ్యక్షులు వంటేరు మల్లికార్జున, సీనియర్ నాయకులు లక్కు కృష్ణప్రసాద్, షేక్ సందాని, సాదిక్ హుస్సేన్, షఫీ, అబ్దుల్ మునాఫ్, వాగాల శ్రీహరి, గద్దర్ బాబు, తదితరులున్నారు.

ఆర్‌అండ్‌బి గృహాన్ని వినియోగంలోకి తేవాలి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ఆత్మకూరులోని రహదారులు, భవనాల శాఖకు సంబంధించిన ఆర్ అండ్ బి అతిథి గృహానికి మరమ్మతులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం ఆత్మకూరులోని ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని ఆర్‌డిఒ మధులత, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఆర్ అండ్ బి అతిథి గృహానికి ప్రహరీ, గదులకు సీలింగ్, పెయింటింగ్ ఇతర పెండింగ్ పనులను చేపట్టాలని సూచించారు. భవనం ఆవరణంలోని చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆర్ అండ్ బి అతిథి గృహానికి అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చి భవనాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. తొలుత ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆర్‌డిఒ ఛాంబర్, సిబ్బంది విధులు నిర్వహిస్తున్న గదులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆర్‌డిఒ మధులత, ఆర్ అండ్ బి ఇఇ మురళీకృష్ణ, డిఇ మదన్‌కుమార్, ఎఇ అనిల్ తదితరులున్నారు.

వెంకట్రావుకు క్రిష్టారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : 3వ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఏరియా ఆసుపత్రి డైరెక్టర్, ద్రోణాదుల వెంకట్రావు ఇటీవల కాలికి సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట క్రిష్టారెడ్డి (కావ్య క్రిష్టారెడ్డి) గురువారం వారి నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నిత్యం తాగునీటి సరఫరాకు ప్రయత్నం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేట 4వ వార్డు మేధా స్కూల్ లైన్‌లో తాగునీరు సరఫరా గురించి గురువారం టిడిపి నాయకులు దాసరి మధు, మున్సిపల్ ఎఇ ప్రసాద్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దాసరి మధుసూదనరావు మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రతిరోజు తాగునీటి సరఫరాకు ప్రతిపాదనలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డులోని తాగునీరు, డ్రైనేజీ రోడ్ల నిర్మాణం వీధిలైట్లు సమస్యలను మున్సిపాలిటీ మాజీ వైస్‌ఛైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి సహకారంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కార దిశగా చూస్తానని తెలియజేశారు. వారివెంట మున్సిపల్ వర్కర్ హజరత్తయ్య స్థానికులు ఉన్నారు.

వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-సంగం : మండలం వెంగారెడ్డిపాలెం గ్రామం లోని సాయిబాబా ఆలయం లో ఆలయ ధర్మకర్త సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి 5వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం..

- బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే ప్రగతిపై దశలవారీగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేతలు షేక్ నూరుద్దీన్‌లు అన్నారు. ఈ సందర్భంగా షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ రైలు మద్దత్ యాప్ ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తెలియజేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో రైల్వే రిజర్వేషన్ కౌంటర్లు తొలగించిన రైల్వే అధికారుల తీరుపై రైలు మద్దత్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నాయకులు బత్తుల రవిచంద్ర, ఆరోగ్యరాజ్, మునుస్వామి, వేణుగోపాల్, రాజారత్నం, భాగ్యరాజ్, బోగోలు వ్యాపారస్తుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, శశికుమార్, ఫిరోజ్, సుభాని, జహీర్, మురళి, లోకేష్, డబ్బింగ్ శ్రీధర్, తదితరులున్నారు.

హైలెవల్ కెనాల్ పనులు పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం
మండలంలోని సోమశిలకు నియోజకవర్గ శాసనసభ్యులు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ త్వరలో రానున్న సందర్భంగా సోమశిల ప్రాజెక్టు ఎస్ఇ వెంకటరమణారెడ్డి గురువారం ఎన్‌టిఆర్, వెంగళరావు, హై లెవెల్ కెనాల్ పైలాన్ పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లోని కంపచెట్లు, పిచ్చి చెట్లు ఎక్కువగా ఉండటంతో అవి తొలగించాలని, మరమ్మతులు చేపట్టాలని సోమశిల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథ రామిరెడ్డిని ఆయన ఆదేశించారు. మంత్రులు రాక విషయాన్ని మండల తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి యోగు పెంచలయ్యతో ఆయన చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర ప్రసాద్, జెఇ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

కావ్య క్రిష్టారెడ్డికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కావలి : భారీ మెజారిటీతో ఎంఎల్‌ఎగా గెలిచి, కావలి చరిత్రను తిరగరాసిన కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్టారెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎంఎల్‌ఎ కావ్య క్రిష్టారెడ్డిని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన అమరావతికి బయల్దేరి వెళ్లారు.

వాకా శివకాశమ్మకు నివాళులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం పాతూరుకు చెందిన వాకా శివకాశమ్మ ఉత్తరక్రియల కార్యక్రమంలో గురువారం కావలి ఎంఎల్‌ఎ దగ్గుమాటి వెంకట క్రిష్టారెడ్డి కావ్య క్రిష్టారెడ్డి పాల్గొని నివాళులర్పించారు. టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ, మంచినీరు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో ఒంగోలు బస్టాండ్ వద్ద పాదర్తి నాగరాజు షాప్ దగ్గర "వాం మహిళా విభాగ్" సభ్యులు దుగ్గిశెట్టి హేమలత ఆధ్వర్యంలో నాగసూరి సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థంగా గురువారం మజ్జిగ, మంచినీరు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగసూరి మానస, నాగసూరి సుకన్య, పెండ్యాల సుప్రజ, పెండ్యాల సురేష్, ప్రసన్న, సునీల్, గోస్ట్ సునీల్ కుమార్, ఘోస్ట్ విద్యా హాసిని, గోస్ట్ చరణీప్రియ, ఒలేటి కమల, పబ్బిశెట్టి కళ్యాణి, చెన్నా కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంకమ్మ తల్లి తిరునాళ్లు

ప్రజాశక్తి-కొండాపురం : మండలంలోని గుట్టుగడాలలో కథలో ఐదు రోజులుగా జరుగుతున్న కోట అంకమ్మ తల్లి తిరునాళ్ల గురువారం ముగిసింది. ఆఖరి రోజు గ్రామ ఊరేగింపు గుటిబండ్లు కట్టి భక్తులు మొక్కుబడులు చెల్లించారు. ఆఖరి రోజు జరిగే ఎడ్ల పందేలు ఆకర్షణగా నిలిచాయి. ఎస్ఐ మహేంద్రా బందోబస్తు నిర్వహించారు.

మంత్రిని కలిసిన చెంచల బాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథిని జెడ్‌పి మాజీ ఛైర్మన్ పి.చెంచల బాబు యాదవ్ గురువారం విజయవాడలో ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ప్రతి పేదవానికి పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడంపై సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

బిసిజి టీకాతో 'క్షయ' నివారణ

ప్రజాశక్తి-ఉదయగిరి : పట్టణ పరిధిలోని బిసినగర్ కాలనీలో గురువారం జరుగుతున్న అడల్ట్ బిసిజి టీకాల కార్యక్రమాన్ని గండిపాలెం ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య పరిశీలించారు. టిబి యూనిట్ సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, మురళి, నూర్జహాన్, ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.అరాఫత్, తదితరులున్నారు.

ఉచితంగా మట్టి నమూనా పరీక్షలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ప్రభుత్వం రూపొందించిన భూ ఆరోగ్య, భూసార పథకం 2024-25లో భాగంగా రైతుల పొలాలలో మట్టి నమూనాలు సేకరించి ఉచితంగా భూసార పరీక్షలు చేయబడుతుందని మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ తెలిపారు. ఈ పథకంలో భాగంగా మండల పరిధిలో 281 మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష కేంద్రం నెల్లూరుకు పంపి వాటి ఫలితాలను రైతు మొబైల్ నెంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో వరికుంటపాడు, రామాపురం వ్యవసాయ సహాయకులు చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రైతులు బొడ్డు వెంకటేశ్వర్లు, నాగేష్, తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం అడవిరాజు పాలెం వద్దగురువారం నెంబర్ 16 జాతీయ రహదారిపై ఆగి ఉన్న ఎపి 31 టిసి 2259 నెంబరు ఉన్న లారీ వెనుక వైపున మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో మోటార్ సైకిల్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు బలమైన దెబ్బలు తగిలి అక్కడికక్కడే చనిపోయారు. వారిలో మోటార్ సైకిల్ నడుపుతున్న మేనకూరు పరమేశ్వర రావు (36), మోటార్ సైకిల్ వెనక కూర్చున్న వ్యక్తి(40) ఎవరో గుర్తు తెలియని వ్యక్తిగా రూరల్ పోలీసులు గుర్తించారు. ఈ కేసును కావలి రూరల్ సి.ఐ. కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సదరు ప్రమాదం గురువారం మధ్యాహ్నం 14.30 గంటల సమయంలో జరిగింది. నెల్లూరులో ఉన్న అమ్మపద్మ చెల్లెలు గౌతమి వద్దకు తన ఎపి 40 ఎం 0917 నెంబరు ఉన్న మోటార్ సైకిల్‌పై వెళ్లి,అక్కడ నుండి తిరిగి గుంటూరుకు పోతూ, మార్గ మధ్యంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తిని తన మోటార్ సైకిల్‌పై ఎక్కించుకుని వస్తుండగా మార్గం మధ్యలో అడవిరాజుపాలెం వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.

పనుల నిర్వహణపై ఎంఇఒ సంతృప్తి

ప్రజాశక్తి-ఉదయగిరి
పాఠశాల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులపై సంతృప్తిని ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని కుర్రపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనులను పరిశీలిస్తూ పాఠశాలలో నూతన టాయిలెట్స్ నిర్మాణం, ఫ్లోరింగ్ టైల్స్, ఎలక్ట్రిఫికేషన్, తరగతి గదుల టైల్స్ నిర్మాణం, పాఠశాల ముఖద్వారపు గేట్స్, ప్రహరీ గోడలు పూర్తయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోట సుభాషిణి అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు టి.సుభాషిని మాట్లాడుతూ ప్రహరీ గోడలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించిన ఎంఇఒ-2 తోట శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతసాగరంలో 'బడిబాట'

ప్రజాశక్తి-అనంతసాగరం : ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ శారద ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ వర్కర్ భాగ్యమ్మ హెల్పర్ నరసమ్మ, ఎఎన్ఎం, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం..!

ప్లాస్టిక్ భూతం పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అంతేకాదు దానిని వినియోగిస్తున్న ప్రజల ఆరోగాన్ని పాడు చేస్తోంది. 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న కవర్లు వాడటంతో జరిగే అనర్థాలపై అవగాహన కరువైంది. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌వాడకాన్ని నిషేధిం చాలని పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు మొత్తుకుంటున్నా వినియోగదారులు ప్రజలు పట్టిం చుకున్న పాపాన పోలేదు. పాలిథీన్ కవర్లపై ప్రజల్లో అవగాహన లోపించడం, దానిని వినియోగిస్తే ఎలాంటి అనర్థాలు కలుగుతాయో తెలిపేవారు

..నామ మాత్రంగా అధికారుల ప్రత్యేక డ్రైవ్‌లు
..ప్రభుత్వ నిబంధనలకు తూట్లు
..అవగాహన కల్పిస్తేనే మేలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల బాధ్యతారాహిత్యం, అధికారులు నిర్లక్ష్యంతో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నివారణ సాధ్యపడటం లేదు. భూపాలపల్లి ఏరియా నిత్యం బొగ్గు, దుమ్ముధూళితో ప్రమాదకరంగా మారింది. దీనికి తోడు ప్లాస్టిక్ భూతం వెంటాడుతోంది. ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సి ఉంది. అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై నామమాత్రంగానే డ్రైవ్‌లు నిర్వహించి, చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్లాస్టిక్‌పై అధికారులు ప్రధానంగా దృష్టి పెట్టలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వ నిబంధనలకు గండి..

గుడికి, బడికి వెళ్లినా, బజారుకు, కిరాణం షాపునకు, హోటల్స్‌కు పోయినా.. మార్కెట్‌కు వెళ్లినా.. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లతో దర్శనం ఇస్తున్నారు. అంతలా ప్రస్తుతం మానవ జీవితంలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. మానవాళితో పాటు పర్యావరణానికి కీడు చేస్తున్న ప్లాస్టిక్ (ఒక్కసారి వాడి పారేసే వివిధ రకాల వస్తువులను) బ్యాన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని వెంటనే వాటిని నిషేధించాలని ఆదేశాలు జారీ చేసింది. 75 మైక్రాన్లలోపు మందం గల ప్లాస్టిక్‌ను వినియోగించకూడదనే నిబంధనలు ఉన్నా.. పాటించని వ్యాపారులు, ప్రజలు.. ప్రస్తుతం 120 మైక్రాన్ల మందం ఉన్న ప్లాస్టిక్‌ను విని యోగిం చకూడదని ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను పాటించడం లేదు.

పెరిగిన ప్లాస్టిక్ వినియోగం..

ఆత్మకూరు మున్సిపాల్టీ దినదినాభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలో వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైంది. గ్రామాల్లో, పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను కిరాణం, సూపర్ మార్కెట్లు, హోటళ్లు, పండ్ల దుకాణాలు, తోపుడుబండ్లు, చిరువ్యాపారులు, చికె న్, మటన్‌షాపులు, చేపలు విక్రయించే వారు, బియ్యం షాపుల యజమానులు, వర్తక వాణిజ్య వ్యాపారులు తమ నిత్య లావాదేవీల్లో ప్లాస్టిక్‌ను అడ్డూ అదుపు లేకుండా వినియోగిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతింటుంది. 75 నుంచి 120 మైక్రాన్ల కంటే తక్కువ పరిమాణం ఉన్న ప్లాస్టిక్ కవర్లను వాడకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ వ్యాపారులు గ్రామాల్లో, పట్టణాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ప్రజలు వాటిని వినియోగిస్తున్నారు. దీంతో నిషేధిత ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయింది. దీనిని నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు.

క్యారీ బ్యాగులు, బెలూన్స్, ఐస్‌క్రీం స్పూన్స్, ప్లాస్టిక్ ఫోర్క్స్, ఇయర్ బడ్స్‌స్టిక్స్, ఫ్లెక్సీలు (100 మైక్రాన్ల పరిమాణంలోపు), స్వీట్‌బాక్స్ ప్యాకింగ్ కవర్లు, సిగరెట్ ప్యాకెట్స్, వాటర్ బాటిళ్లు, డిస్పో గ్లాసులను నిషేధించాల్సిన

అవసరం ఉన్నప్పటికీ అవి కొనుగోళ్లు, అమ్మకా లు జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పర్యావరణాన్ని శాసిస్తూ మానవాళికి పెను ముప్పుగా మారిన ప్లాస్టిక్‌ను బ్యాన్ చేయడం సాధ్యపడే అవకాశం కనిపించడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యామ్నాయ మార్గాలేవి..?!

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తే వాటి స్థానంలో జూట్ బ్యాగులను, క్లాత్ బ్యాగులను అందుబాటులో ఉంచాలి. అలాంటి ప్రత్యామ్నాయ మార్గాలను ఎవరూ చూపడం లేదు. సేంద్రియ పత్తి, వెదురు, చెక్క, మట్టి పింగాణీ, ప్రకతిలో త్వరగా కలిసిపోయే ప్లాస్టిక్‌తో చేసిన వస్తువులను వాడాలి. మట్టి, పింగాణీ పాత్రలను ఆహారం నిల్వ చేయడానికి వినియోగించుకోవచ్చు. ప్రకతిలో త్వరగా కలిసిపోయే కంపోస్టబుల్ కవర్లను చెత్తబుట్టల్లో వాడే కవర్లుగా, కాగితపు కప్పులకు వాడే పైపూతగా, పండ్లు, ఆహార పదార్థాలు, హోటళ్లలో పార్సిళ్లకు, పంటపొలాల్లో మట్టిని కప్పేందుకు తదితర వాటికి వీటిని వాడుకోవచ్చు. అయితే ప్రస్తుతం వీటి తయారీలు దేశంలో ఎక్కడా కనిపించడంలేదు. మొత్తం ప్లాస్టిక్ మయం అయ్యింది. ప్లాస్టిక్ మహామ్మారిని అరికట్టాలంటే ప్రత్యామ్నాయ మార్గాలను చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మృత్యువాత పడుతున్న మూగజీవాలు..

ప్రజలు వినియోగించిన ప్లాస్టిక్ కవర్లను రోడ్లపై డేయడంతో అవితిన్న మూగజీవాలు మత్యువాత పడుతున్నాయని జంతు ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు తిండిసరిగా దొరకక పోవడంతో ప్రజలుపడేసే కవర్లలోని పండ్లను తినేందుకు వచ్చి పండ్లతో పాటు కవర్‌ను తింటున్నాయి. దీంతో పశువుల కడుపులోకి వెళ్లిన ప్లాస్టిక్ విషంగా మారి అవి మృత్యువాత పడటం ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో సర్యావరణంతోపాటు మనుషులకు, మూగ జీవాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. నిషేధిత ప్లాస్టిక్‌పై కఠినమై చర్యలు చేపట్టి, దాడులు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

నామమాత్రంగా ప్రత్యేక డ్రైవ్‌లు..

ఏ దుకాణంలో చూసినా.. ప్లాస్టిక్ బ్యాగులే దర్శనమిస్తాయి. పైగా ప్రజలు కూడా క్యారీ (జూట్) బ్యాగులు తీసుకువెళ్లడం మరిచి పోయారు. అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం పూర్తిగా విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో ప్రతీ శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సెంటర్ సభ్యులతో ప్రతీ బుధవారం ప్లాస్టిక్‌ను ఏరివేసే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. అలాగే జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు ప్రజలు వినియోగించేలా వారికి అవగాహన కల్పిస్తామని అన్నప్పటికీ అధికారులు అడపాదడపగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోనే వేలాదిగా ప్లాస్టిక్ బ్యాగులు దర్శనమి స్తోండటంతో ప్లాస్టిక్ ప్రభావం మానవజీవన విధానంలో ఏ మేరకు ముడిపడి ఉందో తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగేలా కార్యక్ర మాలు చేప ట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. పర్యావర ణానికి ముప్పుగా ఉన్న ప్లాస్టిక్, పాలీతీను కవర్ల వినియోగాన్ని నియంత్రిచాల్సి ఉంది.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షితాయి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సంబంధించిన కరపత్రా లను కోవూరు నియోజకవర్గ శాసనస భ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గురువారం వారి నివాసం లో దేవాదాయ శాఖ ఈఓ రామకృష్ణ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే కామాక్షి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తా మని ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామ న్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల వాసు, ధర్మకర్తల మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'నేను బడికి పోతా' కార్యక్రమం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్చడమే "నేను బడికి పోతా" ర్యాలీ కార్యక్రమం ముఖోద్దేశమని మండల విద్యాశాఖ అధికారి-2 జ యరామా నాయుడు తెలిపారు. తో టపల్లిగూడూరు మండలం సౌత్ ఆ ములూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువా రం నేను బడికి పోతా ర్యాలీ విజయవంతంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు షేక్ అహ్మద్ బాషా ఆధ్వర్యంలో జరిగిన "నేను బడికి పోతా" ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 డి.జయరామ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్చే కార్య క్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలి పారు. అందులో భాగంగా "నేను బడికి పోతా" ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో బడి బయట ఉన్న బడి పిల్ల లను గుర్తించడం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జరుగుతుందని చెప్పారు. గుర్తించిన పిల్లలను గ్రామ వాలంటీర్ల సహాయంతో బడిలో చేర్పించడం జరుగుతుందన్నారు. బడిలో చేరిన బడిఈడు పిల్లలకు స్టూడెంట్ కిట్, ఇతర విద్యా ప్రోత్సహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం నూతనంగా బడిలో చేరిన పిల్లల సామర్థ్యాలు మదింపు చేయడం, వయసుకు తగిన తరగతిలో చేర్చి ఆ తరగతి స్థాయి అందుకునేందుకు బ్రిడ్జి కోర్సును ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చి బడి బయట పిల్లలు లేని గ్రామంగా ప్రకటించడమే నేను బడికి పోతా ర్యాలీ ముఖ్య ఉద్దేశం అని ప్రధానోపాధ్యాయులు అహ్మద్ బాషా తెలిపారు. తదుపరి జరిగిన ర్యాలీలో పిల్లలందరూ "అందరూ చదవాలి అందరూ ఎదగాలి, మన ఊరి బడి మన పాలిట గుడి అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ ఆర్. స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు కె.వసంత లక్ష్మి, కె.హెప్సీ విద్యుల్లత, బి.కష్ణవేణి పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయధికారి

సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఉత్పత్తులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యక రమైన ఉత్పత్తులను పొందే అవకా శముందని జిల్లా వనరుల కేంద్రం ఏఓ శైలజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాచర్లవారి పాలెం, ఈదూరు గ్రామాలలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి వి.వి శిరీష రాణి పర్యవేక్షణలో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమాలకు డిఆర్‌సి ఏఓలు శైలజ, మధురిమలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల రక్షణ, తెగులు నియంత్రణలో సహజ పద్ధతు లను ఉపయోగించడం, సాంస్కతిక చర్యలను స్వీకరించడం ద్వారా పొందిన ఉత్పత్తులను సేంద్రియ ఉత్పత్తి అంటారని తెలిపారు. సేంద్రియ వ్యవసాయాన్ని ఆహార ఉత్పత్తి పద్ధతిలో మాత్రమే చూడకూడదని, స్థిరమైన వ్యవసాయం, అభివృద్ధి, పర్యావరణ పర్యాట కం, జీవవైవిధ్య పరిరక్షణ, వాతావరణ మార్పు కారకాల ప్రభావాన్ని తగ్గించే సాధనాల్లో ఒకటిగా చూడాలని సూచించారు. సేంద్రియ వ్యవస్తాయం నేల నష్టాలను నివారించడం, నీటి నాణ్యతను కాపాడడం చేస్తుందని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షలు, సమగ్ర పోషక యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. రసాయన ఎరువులను అధికంగా ఉపయోగించడం వల్ల సంభవించే దుష్పరిణామాల గురించి తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల వాడకంలో ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వైష్ణవి, విద్యాసాగర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ ప్రధ్యుమ్నకుమార్

చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలి

ప్రజాశక్తి-కోవూరు

బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించే బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులు దేనిని ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన విద్య వనరుల కేంద్రంలో గురువారం మండల స్థాయిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నేను బడికి పోతా అనే కార్యక్రమం పై పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఇఒ జి.వసంత కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో 100శాతం ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు కలిగే ప్రయోజనాలను వారి తల్లిదండ్రులకు తెలియజేయా లన్నారు. గ్రామాల్లో ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ ప్రదేశంలో నిర్వహించాలన్నారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ బడుల్లో చేరే విద్యార్థులకు నాణ్యమైన విద్య .యూనిఫామ్, .పాఠ్యపుస్తకాలు, .నోటు పుస్తకాలు .స్టూడెంట్ కిట్లను ఉచితంగా అందిస్తామన్నారు. పదవ తరగతి చదివిన విద్యార్థులకు ట్రిబుల్ ఐటిలో సీట్లు సాధించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అన్ని విధాల ప్రభుత్వ సదుపాయాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ పి.శైలేంద్ర కుమార్, మండల ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలతో...
ఉదయగిరి శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేయుచున్న
మా ప్రియతమ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
దేవనబోయిన మధు
మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు, వరికుంటపాడు మండలం

మా యువనేతకు ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు
గత 2 దశాబ్దాలుగా నిస్తేజంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి ఊపు తెప్పించి 2024 సాధారణ
ఎన్నికల్లో కందుకూరు గత రికార్డులను బద్దలు కొట్టి 18558 అత్యధిక మెజార్టీని
కైవసం చేసుకుని ఎమ్మెల్యే గా పదవీ ప్రమాణం చేయుచున్న మా నవ యువ నాయకుడు
శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు గారికి
హృదయపూర్వక
శుభాకాంక్షలతో...
చెన్నారెడ్డి మహేష్
మండల తెలుగుయువత అధ్యక్షులు
చెన్నారెడ్డి వరమ్మ
ఎంపిటిసి సభ్యులు
గుడ్లూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.


శుభాకాంక్షలు
ఉదయగిరి శాసనసభ్యులుగా
ప్రమాణస్వీకారం చేయుచున్న
మా ప్రియతమ నాయకులు
శ్రీ కాకర్ల సురేష్ గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
గోళ్ళ విజయ భాస్కర రావు
గుంటూరు తిరుపతయ్య (నరసయ్య)
టిడిపి నాయకులు, కొండ్రాజుపల్లి గ్రామం
వరికుంటపాడు మండలం

శుభాకాంక్షలతో...
గత రెండు దశాబ్దాల తరువాత కందుకూరు
తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం అందించి
నియోజకవర్గ చరిత్రలో 18558 తిరుగులేని మెజార్టీతో
ఘనవిజయం సాధించి కందుకూరు ఎమ్మెల్యేగా
నేడు పదవీ ప్రమాణం చేస్తున్న యువ నాయకుడు
శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు గారికి
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలతో...
దామచర్ల నరసింగరావు, కాంట్రాక్టర్
కందుకూరు - ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

శుభాకాంక్షలు
ఉదయగిరి శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారం చేయుచున్న
మా ప్రియతమ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ గారికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
పేరం సుధాకర్ రెడ్డి
మండల టిడిపి నాయకులు
గణేశ్వరపురం గ్రామ పంచాయతి, వరికుంటపాడు మండలం

శుభాకాంక్షలతో...
రెండు దశాబ్దాల తరువాత కందుకూరు
తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం అందించిన
అందరివాడు టీడీపీ యువ నాయకుడు
శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు గారు
కందుకూరు శాసనసభ్యులుగా
పదవీ ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా
హృదయపూర్వక శుభాకాంక్షలతో...
సుంకర చెంచురామిరెడ్డి
టీడీపీ నాయకులు, కరేడు, ఉలవపాడు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

శుభాకాంక్షలు..
ఉదయగిరి శాసనసభ్యులుగా ప్రమాణస్వీకారంచేయుచున్న మా ప్రియతమ నాయకులు
శ్రీ కాకర్ల సురేష్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు
యరగూటి మాలకొండారెడ్డి
టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు
యరగూటి మదన్ మోహన్ రెడ్డి
టిడిపి నాయకులు
యరగూటి మనోజ్ రెడ్డి
తెలుగుయువత ఉదయగిరి, నియోజవర్గ అధికార ప్రతినిధి
బాదు దుర్గా ప్రసాద్
టిడిపి నాయకులు
తెలుగుదేశం పార్టీ - టి.కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతి, వరికుంటపాడు మండలం

శుభాకాంక్షలు
గత రెండు దశాబ్దాల తరువాత కందుకూరు తెలుగుదేశం పార్టీకి
అఖండ విజయం అందించి నియోజకవర్గ చరిత్రలో 18558 తిరుగులేని మెజార్టీతో
ఘనవిజయం సాధించి కందుకూరు ఎమ్మెల్యేగా నేడు పదవీ ప్రమాణం చేస్తున్న యువ నాయకుడు
శ్రీ ఇంటూరి నాగేశ్వర రావు గారికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలతో...
తల్లపనేని రవీంద్ర బాబు
కందుకూరు పట్టణ తెలుగు రైతు అధ్యక్షులు
తెలుగుదేశం పార్టీ - ఆనందపురం గ్రామం, కందుకూరు (మం), ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.